

మెదడుకు.. మేతేనా?

# కరెంట్ మీటర్

**1** ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ బ్రిటిష్ ఫిజికల్ ల్యాబరేటరీస్ (బీపీఎల్) గ్రూప్ వ్యవస్థాపకుడు అక్టోబర్ 31న కన్నుమూశారు. ఆయన ఎవరు?

**2** ఓ భారీ గుమ్మడికాయను పడవలా చేసుకుని 26 గంటల్లో 73.50 కిలోమీటర్లు ప్రయాణించి ఓ అమెరికన్ గిన్నిస్ రికార్డు సాధించాడు. ఆయన ఎవరు? ఏ నదిలో ప్రయాణించి ఈ ఘనత సాధించాడు?

**3** ఉత్తర కొరియా దేశం ఇటీవల ఘన ఇంధనంతో ప్రయాణించి సుదూర లక్ష్యాలను ఛేదించే ఓ ఖండాంతర క్షిపణిని పరీక్షించింది. ఆ క్షిపణి పేరేంటి?

**4** భారతదేశం భవిష్యత్తులో చంద్రుడి మీదికి భారతీయుణ్ని పంపించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. గ్రహాంతర వాతావరణంలో మనిషి బతకడానికి తగిన ఏర్పాట్లతో ఓ ప్రయోగశాలను ఇస్రో ఇటీవల అనలాగ్ స్పేస్ మిషన్ పేరుతో ప్రారంభించింది. ఎక్కడ?

**5** అమెరికా అధ్యక్ష ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో అగ్రరాజ్యం అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికవుతారనే విషయంలో థాయ్‌లాండ్‌కు చెందిన ఓ బుజ్జి హిప్పొపోటమస్ జోస్యం చెబుతూ వార్తల్లో నిలిచింది. దాని పేరేంటి?

**6** సౌదీ అరేబియాలో ఓ ఒయాసిస్సు దగ్గర సుమారు నాలుగువేల ఏండ్ల ఓ పురాతన పట్టణాన్ని పురావస్తు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఆ ఒయాసిస్సు ఏది? ఆ పట్టణాన్ని ఏ పేరుతో పిలుస్తున్నారు?

**7** రణ్‌బీర్ కపూర్, అభిషేక్ బచ్చన్ తదితర బాలీవుడ్ నటులు, సిండీ క్రాఫోర్డ్, పమేలా ఆండర్సన్ లాంటి హాలీవుడ్ నటులకు ఫ్యాషన్ డిజైనర్‌గా పనిచేసిన వ్యక్తి నవంబర్ 1న మరణించాడు. ఆయన ఎవరు?

**8** ఓ బాలీవుడ్ చిత్రం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఫిజీ దేశాల్లో 197 థియేటర్లలో విడుదలైంది. ఈ దేశాల్లో అత్యధిక థియేటర్లలో ప్రదర్శనకు నోచుకున్న హిందీ సినిమాగా ఏ సినిమా రికార్డు సాధించింది?

**9** ఇటీవల ఓ ఐరోపా ఖండ దేశంలో కుంభవృష్టి కారణంగా ఆకస్మిక వరదలు (ఫ్లాష్ ఫ్లడ్స్) సంభవించాయి. దాదాపు రెండు వందలమంది మరణానికి కారణమైన ఈ వరదలు ఏ దేశంలో సంభవించాయి?

**10** ఇండోనేసియాలో ఓ అగ్నిపర్వతం బద్దలైంది. ఈ ఘటనలో కొంతమంది మరణించారు. దాదాపు రెండు కిలోమీటర్ల ఎత్తువరకు మందపాటి బూడిదను వెదజల్లుతున్న ఆ అగ్నిపర్వతం ఏది?















## జవాబులు

1. తడతిల్ పరంబిల్ గోపాల కృష్ణన్ నంబియార్ (94)
2. గారీ క్రిస్టెన్‌సెన్, కొలంబియా నదిలో
3. హ్వాసాంగ్– 19
4. లడఖ్‌లోని లేహ్ దగ్గర
5. మూ డెంగ్
6. ఖైబర్ ఒయాసిస్సు, అల్– నతాహ్ పట్టణం
7. రోహిత్ బాల్ (63)
8. అజయ్ దేవగణ్ నటించిన 'సింఘం– అగైన్'
9. స్పెయిన్
10. మౌంట్ లెవొటొబి లకిలకి